# నవ్వముని



ఆకలితో వున్న సింహాల సమూహం జూలు ఎగరేసి గర్జిస్తూ కొండమీంచి లోయలో కనబడిన ఆహారం పైకి లంఘించినట్లు కెరటాల జూలు విరబోసుకుని పూనకంతో మా ముందు విరుచుకు పడుతోంది సముద్రం.

బందరు. మంగినపూడి రేవు. గాలి చేతుల్తో అప్యాయంగా ఒళ్ళంతా నిమిరే ఒక అతిచల్లని ఉదయం. ఈ చల్లదనంలో అతి ప్రాచీనమైన ప్రకృతికి చెందిన కరుణ రూపరహితంగా కదలాడుతోంది. దూరంగా కోరస్ బృందంలా ఆకుపచ్చని యూనిఫారంలో గుసగుసలు పోయే సర్వీచెట్లు, కూచున్నంత మేరా అణకువగా అతి మెత్తగా లోపలికి అణిగిన ఇసక పరుపులో ఎదురెదురుగా ఒక పక్కకు ఒరిగి పడుకోడం లాంటి భంగిమలో కూచున్న నేనూ, జీవన మూర్తి. తూర్పింకా తెల్లబడలేదు. తెల్లవారు ఝాం చీకట్లు గాల్లో అక్కడక్కడా అదృశ్య హస్తమేదో ఆరేసినట్టు వేలాడుతున్నాయ్. చాలా మిస్టిక్ ఉదయం-ఎప్పుడుపడితే అప్పుడు ఎక్కడబడితే అక్కడ, ఎంతకు పడితే అంతకు దొరకని ఉదయం. సూర్యుడు పుట్టడం చూడ్డాని కొచ్చాం మేమిద్దరం. మాకు ఆ సముద్రపొద్దు లేత ఉదయాన్ని సాధ్యం చేసిన రెక్కల్లేని ఇనపజంతువు- జీపు-కాస్తదూరంగా ఇసకలో చక్రాలు దింపి ఠీవిగా సెంట్రీలా నిలబడి సమయం, స్థలం దాటి ఎటో చూస్తూ ఏమిటో ఆలోచిస్తోంది. ఆ క్షణం ఆ జీపుకి ప్రాణం లేదంటే నమ్మబుద్ధి కావడం లేదు యంత్రాలు కూడా సెంటిమెంటులో భాగమైపోయేక్షణమది. రాధాకృష్ణకి నమ్మిన బంటు యీ జీపు, అతని అధికార జీవిత భాగ స్వామి అతురాలా. కావాలంటే ఒక శ్వాస కోశమో, ఒక కాలో, చెయ్యో దానం చేయ్య డమో, అద్దెకివ్వడమో చాలా సునాయాసంగా చెయ్యగలడు మా రాధాకృష్ణ - యీ జీపు తప్ప. అలాంటి రాద నా ప్రయాణావసరమూ జీవనమూర్తి పేరూ చెప్పంగానే సంతోషంగా నా ఆధీనంలో వుంచాడీ వాహన బాణాన్ని. ఎన్నో ఏళ్ళ తర్వాత బందరు వేపొచ్చాను జీవితంలో ఎన్నో అనుభవాల జంక్షన్లు దాటి. అదే బందరు, అదే మంగినపూడి, అదే సముద్రం, ఎవరు మారింది? స్థలమా, కాలమా, నేనా?

జీవనమూర్తి ఇక్కడే వుంటున్నాడని ఇక్కడి కొచ్చాకే తెలిసింది చాలా యాదృచ్ఛికంగా. ఎన్నాళ్ళబట్టో కలుసుకోవాలని, మాట్లాడాలని ..... సాధారణ మిత్రుల దుబారా సాయంత్రాల గ్లాసుల చర్చలో వినబడింది మొదట జీవనమూర్తి పేరు. నేనప్పుడు పెద్దగా పట్టించుకోలేదు. క్రమంగా నేను అస్తారపరంగా చూసుకునే మిత్రులు సైతం గౌరవపరంగా జీవనమూర్తి గురించి మాట్లాడినప్పుడు నాలో కుతూహల బీజం పడింది. అది మొక్కయింది. వృక్షమైంది కొన్నాళ్ళకి. జీవనమూర్తిని కలుసుకోవాలి.

ఎవరీ జీవనమూర్తి? లౌక్యలోకం లోంచి చూస్తే- బందర్లో; ఏదో అనామకపు స్కూల్లో పాఠాలు చెప్పే వృత్తి టీచరు. అమీబా తెగి, తెగి చివరిగా తెగి పెరిగిన సర్వసాధారణ ప్రాణి. కాని, నా మేధావి మిత్రులమనసుల్లోమాత్రం అనేక అసాధారణమైన వ్యక్తి. జీవితాన్ని అనేక కోణాల్లోంచి అవలోకించినవాడు. ఒక నాణెపు రెండువైపుల్ని ఒకేసారి చూడగలిగిన వాడు. జీవనవాఖ్యాత. అంతులేని అఘాతాలు అంతరాళాల్లో దాచుకుని అడవిపువ్వులా నవ్వగలిగిన తాత్వికుడు, స్నేహప్రియుడు, నవ్వుకు మంచిమిత్రుడు. మనుషుల్ని, ప్రకృతినీ ప్రపంచమార్గాన్ని పుస్తకంలా చదవగలిగినవాడు. ఇవీ వాళ్ళ మాటల్ని వడగడితే అతని గురించి తేలిన కొన్ని అభిప్రాయాలు.

మానవేతిహాసంలో మరుగునపడిన మరో నాగరిక శతాబ్దంలోంచి హఠాత్తుగా లేచొచ్చి నా ముందు రోమన్ స్టాచ్యూలా కూచున్న జీవనమూర్తి. తెల్లని పంచే, తెల్లని లాల్చీ, చామనచాయ, మానవాకారంలోకిపోతపోసిన గాంభీర్యం, అంతలోనే చిర్నవ్వు. స్నేహాన్ని చిరునె పెదవులపై దీపం వెలిగించినట్టు.

అవిశ్రాంతంగా అనాది చరిత్ర ఆకల్నం తట్టి ఘోషిస్తూ రెచ్చిపోతూ జల సింహాలు దూకుతూనే వున్నాయ్.

ఎంత శబ్దం, ఎంత నిశ్శబ్దం, తెగిపోతూప్రవహిస్తూ, ప్రవహిస్తూ తెగిపోతున్న క్షణాలమధ్య ఒక క్షణం నేను రెండు సముద్రాలమధ్యలో కూచుని వున్నట్లు అనుభూతి పొందాను. ఒకటి కల్లోల సముద్రం. రెండోది గంభీర సముద్రం. కానీ జాగర్తగా వింటే యీ నిశ్శబ్దంలోంచి, యీ నిశ్చలనంలోంచి ఏమిటో నాతో మాట్లాడుతున్నట్టే వుంది జీవనమూర్తి.


నిన్న సాయంత్రం జీవనమూర్తి ఇక్కడే వుంటాడని తెలిసీ తెలియంగానే వెతుక్కుంటూ వెళ్ళాను అతనింటికి. వరండాలో చాలా తీవ్రంగా దేశ రాజకీయ సుఖరోగాల గురించి చర్చిస్తున్న పెద్ద గుంపుని నెమ్మదిగానప్పుతూ పంపేసి నాతో ఒంటరిగా ఆయన మిగిలినప్పటికి రాత్రి ప్రౌఢగా మారింది. అంతసేపూ ఆ చర్చలో ఆయన మాట్లాడిందిలేదు, దీపం చుట్టూ రెక్కల పురుగులుచేరిన ఆకర్షణేదో జీవనమూర్తిలో వుంది. విశ్లేషణ జ్ఞానమేకాదు. అర్థవంతమైన ఆయన నవ్వుకావచ్చుబహుశా, అంతసేపూ ఆయన్ని చదువుతూ కూచున్న నాకు పెంకుటిళ్ళ వరసమధ్య ఒకపెడగా దరిద్రానికి సిగ్గుపడని ఆ గుడిసెలో ఆధునిక సోక్రటీస్‌లా కనిపించాడు జీవనమూర్తి.

లాంతరు వొత్తిపెంచి, ఇంట్లోకెళ్లి మరో గ్లాసు మంచినీళ్ళు నాతో తాగించాక, నా గురించిన వివరాలు వివరంగా అడిగి—విన్నాక, ఎన్నో ఏళ్ళబట్టీ పరిచయమున్నట్టు అతిత్వరలోనే కాలాన్ని స్నేహంగా మార్చడానికి మామూలుగా పట్టే సమయాన్ని అధిగమించి నన్ను దగ్గిరగా తీసుకున్నాడు జీవనమూర్తి. వయసిచ్చే అనుభవాలను మించి ఎదగగలిగితేతప్ప సాధ్యంకానిదది. నా మిత్రుల అంచనాల్ని అనుమానిస్తూ వెళ్ళిన నేను ఆ విషయమే అక్కడ మరిచిపోయినాను. నేను బందర్లో గడసిన రోజులూ, నేను చదువుకున్న ప్రాంతాలూ, ఉద్యోగంలో గడపిన స్థలాలూ మొదలయిన వివరాలు అడిగి తెలుసుకున్నాక చాలా సహజంగా — 'మీరేం సుఖంగా వున్నట్టు లేదే- కారణమేమిటి?' అన్నాడు.

నేను సుఖంగా లేనా? లేక వున్నానా? సుఖం భౌతికమా, మానసికమా, ఆదర్శమా?

"సుఖంగానా, సుఖంగానే వున్నానే"

# జీవన మూర్తి



"అది అర్థం కాదేమోగాని, ఏంమాత్రం కాదు" అన్నాడు జీవనమూర్తి నవ్వుతూ. కల్మితరంగాలులేని నవ్వు. బయట చాపమీద లాంతరు క్రీనీడల్లో కూచున్నాం మేము. ఆయన ముఖం వివరంగా కనబడ్డం లేదు.

"లోకంతో చాలా గొడవలు పడ్డట్టున్నారు మంచిదే"

టెస్ట్ ట్యూబ్‌లో నన్నిరికించినట్లు ఫీలయ్యాను – నమ్మా, నా వాక్యపరిధినీ గమనిస్తూ మాట్లాడుతున్నాడు జీవనమూర్తి– కానే పోగి, మరికొన్ని ప్రశ్నలు.

"జీతం సరిపోతుందా? మీ భార్య మీతో సహకరిస్తుందా? మీ పిల్లలు మీరనుకున్నట్టు పెరుగుతున్నారా? ప్రమోషన్లు అన్యాయం లేకుండా వొస్తున్నాయా?" మధ్య మధ్యలో కాస్త కాస్త జాగా వొదిలి యిలాటి ప్రశ్నలు వేశాడు. అన్నింటికి అవుననే చెప్పాను, అవన్నీ నిజమే కాబట్టి. కాని, నేను సుఖంగానే వున్నానా? అర్ధరాత్రి నిస్పృహా, నిరాశ, అశాంతి అంచుల్లేకుండా అడుగు పొరల్లో కదలాడుతుందెందుకు? నేను పాల్గొన్న సాంఘిక రాజకీయ ఉద్యమాలూ, నేను నమ్మిన సిద్ధాంతాలూ, వయసుతోపాటు అనుభవాల పేరట ఆలోచనల్లో వస్తున్న మార్పులూ ఆల్బంలో ఫోటోల్లా గుర్తుకొస్తున్నాయి. అన్నీ సజావుగానే వున్నాయా? కానీ, రోజులు ఎండుటాకుల్లా రాలిపోవడంతప్ప యీ జీవితంతో సాధించిందేమిటి? కోరుకున్నది సాధించడం కాదా సుఖం? ఏదో మోసం, దగా నమ్మకాల్లోనే. మాట్లాడుతున్నాను. జీవనమూర్తి వింటున్నాడు. ఆ తర్వాత మా మధ్య అగాధం లాంటి నిశ్శబ్దం.

తిరిగి పుచ్చ పువ్వులా నవ్వు. "ఈ ప్రపంచం మీరూహించినట్టుందా ? ఈ ప్రపంచంతో మీకు సమాధానం కుదిరిందా? ఈ ప్రపంచం మీకు మీకు కావలసినవన్ని సమకూర్చ గలిగిందా? లేక ఈ ప్రపంచంతో రాజీ పడ్డాననుకుంటున్నారా? ఎందుకు అశాంతి? ఈ ప్రపంచ చక్రం గురించి ఎప్పుడన్నా ఆలోచించారా? పుస్తకాల్లోంచి కాదు మీ అనుభవాల్లోంచి, మీ మనసు చెప్పింది, మీ ఇంద్రియాలు చెప్పేదేమిటో చెప్పండి" అన్నాడు జీవనమూర్తి.

ఏదో చెప్పడానికి ప్రయత్నించాను. జీవనమూర్తి వారించాడు. "తొందర్లేదు– ఆలోచించి, లోకంలో నిజాలుగా చలామణి అవుతున్న వాటిని నమ్మి చెప్పకండి, మీకు నిజమని మీ రక్తం చెప్పిందే చెప్పండి."

నిజానికి యీ ప్రశ్నలు నాకు ఇంతకు

ముందు తటస్థపడినట్లు అనిపించినా, యి లోక చట్రాన్ని గట్టిగా పట్టించుకుని నేను ఆలోచించినట్లు లేదు. ఎవరో ఆలోచించి పెట్టి సిద్ధాంతాల్లోంచే యీ లోకాన్ని చూశానని కుంటాను. ఒకపక్క జీవనమూర్తి యిటువంటి విషయాలు మాట్లాడుతుంటే ఎంతో హాయిగావుంది. గొప్ప సాయంత్రాలూ రాత్రులూ ఎన్నో పైపై విషయాలు మాట్లాడి, మాట్లాడి అలిసిపోయిన మిత్రుల సాహిత్య సాంస్కృతిక, రాజకీయ సిద్ధాంత గోష్ఠులూ సెమినార్ల పేరుతో జరిగిన తంతులూ గుర్తొచ్చింది.

'ఈ లోకంతో నాకు సమాధానం కుదరలేదనే చెప్పాలి. అయితే, యీ లోకం ఎందుకిట్లావుంది? ఇక్కడ ఎట్లా బతకాలి? ఎట్లా బతికించాలి? ఎట్లా బతకాలని శాసించాలి అందుకేం చెయ్యాలి?' వంటి ప్రశ్నలకు సమాధానాలు దొరికితే, వాటినిబట్టి యీ లోకం ఎవరికైనా నిజంగా సమాధానం కుదిరిందీ లేనిదీ నిర్ధారించవొచ్చుననుకుంటాను' అన్నాను 'ఈ జీవితం గురించీ, యీ ప్రపంచం గురించీ యీ వ్యక్తిగత, సమూహ సమస్యల గురించీ మీరే మనుకుంటున్నారో వినాలనుంది' అన్నాను కాసేపాగి.

'పొద్దున్నే లేవగలరా?' అన్నాడు జీవనమూర్తి హఠాత్తుగా. 'లేవగలను' అన్నాన యీ ప్రశ్న ఎందుకు వేశాడో అర్థ కాకుండానే. 'అయితే తెల్లవారుజామున 4-30 గం.లకి యిక్కడికొచ్చేయండి. మంగినపూడి వెడదాం. మీరు సముద్ర స్నానంచేసి చాలాకాలమైనట్టుంది'-లేచాను. బయట జీపు వరకొచ్చాడు జీవనమూర్తి. సముద్రస్నానం ఎట్లా వొదులుకోగలను. సరిగ్గా 4.30 గం.లకి జీపు తోలుకుంటూ వొచ్చేసాను బందరు బద్ధకపు రోడ్లని లేపుకుంటూ. అప్పటికే సిద్ధమై ఇంటిముందు పచార్లు చేస్తున్నాడు జీవనమూర్తి.

చల్లగాలి చెంపల్ని కోస్తోంది, జీపుముందుకు వురుకుతోంది. నా పక్కనే మాట్లాడడంలో నమ్మకంలేని వాడిలా జీవనమూర్తి. ఆయన గాంభీర్యాన్ని బద్దలుకొట్టే సాహసం చెయలేకపోయాను. ఈలోగా, రోడ్డుపక్కల సైనికుల్లా బారులు తీరిన సరేడు చెట్లూ, రోడ్డు ఎత్తుపల్లాలూ, చిలకలపూడి పాండురంగని గుడిలోంచి మేల్కొంటున్న భజన గీతాలూ నాకేవేవో జ్ఞాపకాల వూసులు చెబుతూనే వున్నాయ్. సముద్రఘోష దగ్గరపడుతోంది. జీపు ఒడ్డున ఆపి, సరాసరి సముద్రంలోకి వెడదామని కాళ్లు ముందుకు వెయ్యగానే, చెయ్యి పట్టుకుని ఆపి, కెరటాలకి కాస్త దూరంగల ఇసకలో కూచోమని సంజ్ఞ చేశాడు జీవనమూర్తి. పిచ్చి సముద్రం మా వంక తెరలుతోంది.

అలా సముద్ర వొడ్డున సముద్రాన్ని తాకకుండా, మమ్మల్ని తాకనివ్వకుండా తదేకంగా చూస్తూఎంతసేపున్నామో, తూర్పున పెనుపువ్వాలేవో విచ్చుకుంటున్న కాంతి. ఆకాశంలోకి ముసురుకున్న మేఘాల తునకల మధ్య సిజేరిన్ ఆపరేషన్ జరిగింది. రక్తంలో తడిసి దూది పింజల్లామారిపోయిన మేఘాన్ని తోసుకుంటూ సముద్ర గర్భం నుంచి బయట పడ్డాడు సూర్యుడు-ఎన్ని రోజులు యిట్లా యీ లోకం కోసం ఎన్ని సూర్యుళ్ళని కన్నదో యీ సముద్రం-శూన్యాన్ని తన్నుకుంటూ పైకి ఎగబాకుతున్నాడు సూర్యుడు-వెలుగు చిమ్మి సముద్రమంతా వజ్రాలు పరచిన వేదికలా మారిపోయి వజ్ర సింహాలు యింకా కసిగా దుముకుతున్నయ్.

సూర్యుడు బయటపడగానే, నేను పక్కన కూచుని వున్నాననే ధ్యాస కూడా లేకుండా హఠాత్తుగా, ఓ వింత శక్తితో లేచాడు జీవనమూర్తి.

సమ్ముద్రం ముందు నిలబడి సముద్రం వంక ఒకసారి తీవ్రంగాచూశాడు-తర్వాత వడివడిగా

## నువ్వొస్తే అలజడి

నువ్వొస్తేనే అలజడి,
అధిక ధరలు
ఆకాశాన్నంటే అలజడి,
తారలకు భూలోకంతో
పోటీల అలజడి
దౌర్భాగ్యుడి పూరిగుడిసెలో
నిట్టూర్పుల అలజడి
నీ వొస్తేనే
ఓ పెద్ద అలజడి!
ఓ దీపావళీ!!

వద్దిరాజు

కొన్ని అడుగులు ముందుకు నడిచాడు. అతని కదలికలో సైనికుడిసన్నద్ధతవుంది. శరీరమంతా ఏకాగ్రత వుంది. అతన్నే ఆశ్చర్యంగాచూస్తూ వుండిపోయాను. తిరిగి ఆగి, సముద్రం వంక చూసి, కెరటాలు ఒడ్డున నాలుకలుగా వచ్చి నేలని తాకి తిరిగి వెనక్కి వెళ్ళిపోతున్న రేఖకి ఒక గజం యివతలిగా మోకాళ్ళమీద కూచుని రెండు చేతుల్లో మట్టిని పెళ్ళగించి గొయ్యి చేస్తున్నాడు. పిచ్చిక గూళ్ళు కడదామనుకుంటున్నాడా? నేను కూచున్నచోటు నుంచి లేచి అతని చర్యల్నే గమనిస్తున్నాను. అతని రెండు చేతులూ రెండు పలుగుల్లా పని చేస్తున్నాయ్. పది నిమిషాల్లో మూడడుగుల పొడవు, ఒక అడుగు వెడల్పుగల గొయ్యి తవ్వాడు. మోచెయ్యి లోతు వుంది. వెంటనే ఏ మాత్రం ఆలస్యం చెయ్యకుండా సముద్రంలోకి మోకాలు లోతు వరకూ వెళ్ళి దృఢంగా నిలబడ్డాడు.

నేనూ అతనికి కాస్త దగ్గరగా వెళ్ళి చూస్తున్నాను. కెరటాలు పాదాలకింద మట్టినితవ్వేసి పడెయ్యడానికి ప్రయత్నిస్తున్నయ్, జీవనమూర్తి దృఢంగా నిలబడి, చేతులు రెండూ పైకెత్తి, గుప్పిళ్ళుబిగించి తన మీదకువస్తున్న కెరటాల్ని దఖీదఖీమని బాదుతూ సముద్రాన్ని కవ్వించ నారంభించాడు. కాసేపట్లో అతను నుంచున్నంతమేరా అల్లకల్లోలంగా తయారైంది. సముద్రఘోష పెరుగుతున్నట్టుగా వుంది. తలతో కెరటాల్ని ఆంబోతులా ఢీకొంటున్నాడు. పడగెత్తినట్లు కసిగా మీద మీదకు వొచ్చిపడే కెరటం సమీపించగానే రెండు చేతుల్లోనూ బాదుతున్నాడు. కెరటం ముక్కలవుతోంది. తిరిగి జీవనమూర్తిని జలఖడ్గాలతో ఎదుర్కొంటోంది. సముద్రంమీద పగబట్టినవాడిలా, పిచ్చివాడిలా జీవనమూర్తి పోరాడుతున్నాడు. సముద్రము....కెరట విచ్ఛిత్తి, జీవనమూర్తి అలిసిపోని పోరాటం చాలాసేపు కొనసాగింది-ఉన్నట్టుండి, ఎట్లా ప్రారంభించాడో అట్లాగే జీవనమూర్తి కెరటాల్ని ఎదుర్కోవడం ఆపి వెనక్కి తిరిగి వడివడిగా ఒడ్డుకు వచ్చి తను తవ్విన గొయ్యి దగ్గర కొచ్చి నిలబడ్డాడు-నీళ్ళతో పూర్తిగా నిండిపోయింది జీవనమూర్తి గొయ్యి వంక, సముద్రం వంక చూశాడు. లాల్చి జేబులోంచి ఏదో వస్తువు తీశాడు, కుడి చేత్తో దాన్నెత్తి పట్టుకున్నాడు. ఎడమచెయ్యి కూడా పైకెత్తాడు. కాస్త దగ్గరకు వెళ్ళి చూశాను. అతను పట్టుకున్నది విప్పిన చాకు.

రౌద్రంగా సముద్రాన్ని చూస్తూ చూస్తూ ఒక్క ఉదటున ఎడమచెయ్యి బొటన వేలు విడిగా పైకెత్తి కుడిచేతిలోని చాకుతో ఒక్క గాటుపెట్టాడు. రక్తం బొట్లుబొట్లుగా కారుతోంది. అతని ప్రవర్తన నాకు చాలా విచిత్రంగా వుంది. రక్తం కారుతున్న బొటన వేలిని అలాగే సముద్రానికి చూపిస్తున్నట్లు ఎత్తి సముద్రంలోకి తిరిగివడివడిగా మొలలోతు వరకూవెళ్ళి నిలబడి పైకి వస్తున్న కెరటాల పైకి చేతిని వుంచి రక్తపు చుక్కల్ని కెరటాల తలలమీద పిండుతున్నాడు. రక్తక్రతువు ముగిసినట్లుంది-తిరిగి కెరటాల్ని రెండు చేతుల్తోనూ ఢీకొని, వెనక్కి నడుస్తూ ఒడ్డుకొచ్చి జీపు దగ్గరకెళ్ళాడు-వెనక్కి వెళ్ళి లోపల్నుంచి ఓ బిందె తీసి భుజానికెత్తుకుని మళ్ళీ మొలలోతుకు సముద్రంలోకి వెళ్ళాడు. బిందెకు గుడ్డకట్టివుంది మూతిచుట్టూ. నేను తెల్లవారు జామున గమనించనేలేదు, జీపులో బిందె ఎప్పుడు పెట్టాడో. బిందె మూతి విప్పి, రెండు చేతుల్తోనూ పైకెత్తి బిందెలోని నీళ్ళుసముద్రంలోపోశాడు. అప్పుడు తాపీగా ఒడ్డుకువొచ్చి నా పక్కకు తిరిగి....

"ఏం అలాగే నిలబడి వున్నారు, కానివ్వండి, నేను చేసినట్టు చెయ్యండి" అన్నాడు. ఆ కంఠంలో సూచనలేదు. ఆజ్ఞ వుంది. మంత్రించినట్టు లేచి, అతన్ని అనుకరిస్తూ, అతను తీసిన

గొయ్యికి కాస్త దూరంలో నేను కూ మరో గొయ్యి తీశాను. మొదట చేతులు మాట వినలేదు. ఒళ్ళంతా చెమట్లు పట్టేశాం. గొయ్యి పూర్తయ్యేప్పటికి చేతులూ, కాళ్ళు కట్టెల్లా అయిపోయినై. అలవాటులేని ప వూహించని పని.


ఎండ వదునెక్కుతోంది. నేను అలిసి అ తున్నప్పుడల్లా 'ఊఁ' అని గర్జిస్తున్నా జీవనమూర్తి. సముద్రంలో కెళ్ళి కెరటా కలియబడుతున్నప్పుడు పాదాల్ని ఎవ వెనుచేతుల్తో పట్టుకుని యీడ్చేస్తున్నట్ట విడిపోయేవాడిని — కెరటాలు నా తలని జు పట్టుకుని ముంచేస్తూ ఊపిరాడకండా వుక్కి బిక్కిరి చేస్తున్నాయ్. 'ఊఁ' అని కొరడా జడిపించినట్టు జీవనమూర్తి పక్కనే నిల ఆర్డర్స్ జారీ చేస్తున్నాడు, అతను 'ఇ చాలు, ఒడ్డుకి రమ్మని సంజ్ఞ చేసేవరకు టాల్తో నాకు కయ్యం తప్పలేదు. ఒళ్ళం పచ్చి పుండయిపోయింది. నా శక్తినం సముద్రం పీల్చేసినట్టయింది. ఆయాసపడు ఒడ్డుకువొచ్చి చూస్తే గొయ్యి నీటితో ని పోయి వుంది. చాకు చేతికందించాడు జీ మూర్తి. చూస్తూ చూస్తూ నా బొటన వే నేనే చాకుతో గాయపరచలేక పోయా తిరిగి వెనకనుంచి కొరడా జడిపింపు. కెరట మీద నా రక్తం పోశాను. బిందెలో జీ మూర్తి మిగిల్చి వుంచిన నీటిని కెరటాల మీ కుమ్మరించాను. అది కాంగానే, బిందె చేతుల్లోంచి తీసుకుని జీపులో పెట్టి. ప్రశాంత డ్రైవర్ పక్కసీట్లో కూర్చున్నాడు. ఇ పోదాం అన్నట్టు జీవనమూర్తి.

నేను రాత్రి కలుసుకున్నదీయన్నేనా? ఆశ్చర్యం, యాంత్రికంగా కూర్చుని జీపుస్టా చేశాను. దారిలో ఒక్క మాటకూ మాట్లాడలేదు జీవనమూర్తి. ఇంకా, ఇదం ఎందుకో, చెబుతాడనుకున్నాను. ఆకా లోకి చూస్తూ ఏదో ఆలోచనలో వు పోయాడు. నా శరీరం చాలా ప్రయత మీద డ్రైవ్ చేస్తోంది. ఒళ్ళంతా ఉప్పు.

జీపు జీవనమూర్తి ఇంటి ముందుకొ నిలబడింది. 'రాత్రికి తప్పక రండి' అంటూ సమాధానం కూడా ఎదురుచూడకుం ఇంట్లోకి వెళ్ళిపోయాడు జీవనమూర్తి.

నేను మరోసారి స్నానం చేశాను, అవయవా వాటి స్థానాల్లో అవి సెటిల్ అయ్యేంద సహాయం చేసి. జీవనమూర్తి చర్యల పా నుండి తేరుకుని, నా మనసు కొన్ని చూసు రాత్రి జీవనమూర్తి ఇంటికి వెళ్ళేటప్పటికి బా పొద్దుపోయింది. 'భోజనం చేశారా?' తిరిగి ఆప్యాయమైన ఆప్యాయత జీవనమూర్తి కం లో. రాత్రి నేను చూసిన మనిషి మళ్ళీ ఆయ ప్రత్యక్షమయ్యాడు.

ఇద్దరం బయటికొచ్చాం. జీపు వొ వాహ్యాళిలాంటి నడక ప్రారంభించాం. యపు జీవనమూర్తికీ, రాత్రి ఇప్పుడూ, చు




న్న జీవనమూర్తికీ ఏమీ సంబంధం లేదు. ఈ రెండు బొమ్మల్నీ కలపాలని ప్రయత్నిస్తున్నాను. కానీ రెండూ ఒక దానిలో మరొకటి లీనం కావడం లేదు. సైకిళ్ళూ, రిక్షాలూ, మిఠాయి బళ్ళూ, సినిమా జనం-ఇళ్ళకు వెళుతున్నారు. రోడ్డుకు పక్కగా "జనాన్ని తప్పించుకుంటూ, నా భుజంమీద చెయ్యేసి 'రాత్రి మీరడిగిన ప్రశ్నలకేమైనా ఉదయం సమాధానాలు దొరికాయా?' అన్నాడు జీవనమూర్తి. తిరిగి అదే అర్థవంతమైన నవ్వు.

నేను తెల్లబోయి, అడ్డంగా తలూపాను.

జనం పల్చపడ్డారు. జీవనమూర్తి సన్నగా. హృదయానికీ, మనసుకూ అతి సమీపంగా మాట్లాడడం మొదలుపెట్టాడు.

'ఈ లోకం సంకేతాల మయం. ఈ సంకేతాల్ని విడదీసి, విశ్లేషించుకుంటూ వెళ్ళడమే జీవనగమనం. ఈ ప్రపంచ సముద్రంలాంటిది. అది మనం పుట్టకముందు వుంది, మనం పుట్టిన తర్వాతా వుంది. అప్పటికీ జీవిస్తున్న ప్రపంచంలోకి మన మొచ్చాం. ఈ ప్రపంచం చట్టాన్ని ఒప్పేసుకుంటే సముద్రంలోకి వెళ్లి హాయిగా స్నానంచేసి ఒచ్చెయ్యవచ్చు. కాని, ఈ ప్రపంచ చట్టంతో సమాధానపడనివారు చెయ్యవలసిన మొదటి పని — 'నేను ఈ చట్టంతో సమాధాన పడను అని ప్రకటించాలి, తర్వాత ఆ చట్టాన్ని ఎదుర్కొని, ఆ చట్టాన్ని విచ్ఛిత్తి చేయ్యడానికి ప్రయత్నించడం. చట్టం ఒకంతట విచ్ఛిత్తి కాదు. ఏ ఒక వ్యక్తి వల్లా విచ్ఛిత్తి కాదు, వ్యక్తిగాని, సమూహంగాని చెయ్యవలసింది చట్టాన్ని కుదపడం, తర్వాత దాన్ని కొంత ముందుకు జరపడం, గొయ్యితీసి ఉదయం మనం సముద్రాన్ని ముందుకు జరిపినట్లు. తర్వాత రక్తంతో యుద్ధానికి అంకితం కావడం, ఆ తర్వాత యీ చట్టానికి తమ ప్రత్యామ్నాయ ఆలోచనా చట్టాన్ని సమకూర్చడం,' జీవనమూర్తి నా సంక

చూస్తూ ఆగాడు. మేం కుండీ చేరుకున్నాం. కుండీ చుట్టూ నెమ్మదిగా చక్రాలు చుడుతున్నాం. అతని మెత్తని చెయ్యి నా భుజం చుట్టూ. సముద్రంవద్ద అతని చర్యల్ని, ఇప్పటి అతని వ్యాఖ్యానాలని నేను సరిపోల్చుకుంటున్నాను. తిరిగి జీవనమూర్తి —

"చాలామందికి యుద్ధం చెయ్యాలనుంటుంది, అప్పటికి వున్న ప్రపంచంలోని అప్పటికివున్న సిద్ధాంతాల్ని పట్టుకుని యుద్ధం చేస్తున్నామనుకుంటారు. వారికి ఫలితాలకంటే, యుద్ధం చేస్తున్నామనుకోవడమే సుఖంగా ఉంటుంది. త్యాగాలు చేస్తారు. ఈ త్యాగాల ఫలితమేమిటో చూడరు. ఫలితం చూడని యుద్ధం అవకాశం చేస్తుంది. పాత ప్రపంచాన్ని సరికొత్త రూపంలో తిరిగి జీవింపజెయ్యడానికి వుపయోగపడుతుంది. ఆయుధాలు పదునుగావున్నాయో, మొండిబారిపోయాయో చూడరు, ఫలితం ప్రకారం కొత్త ప్రపంచ నిర్మాణానికి పూనుకోరు. భావాన్ని భావంతో జయించాలి. ఏదయినా ఫలితమే ప్రధానమైనప్పుడు ఏ వస్తువయినా ఆయుధంగా మలచవచ్చు. యుద్ధశ్రమ, త్యాగసుఖం, ఆయుధ ధారణ మాత్రమే పట్టించుకుని, ప్రత్యామ్నాయ జీవన తాత్విక ఆలోచనా చట్టాన్ని సమకూర్చడం గురించి ఆలోచించని యుద్ధం పాతప్రపంచాన్ని చంపలేదు. లోక సంకేతం ఎప్పటికప్పుడు భ్రాంతితో మోసగిస్తుంది. ఎప్పటికప్పుడు సిద్ధిస్తున్న ఫలితమే మైలురాయిగా పెట్టుకోవాలి."

ఇంటి వరకే వొచ్చేశాం, నేను అన్వయించుకుంటూ వింటున్నాను. 'మరోసారి కలుసుకుందాం' అని నవ్వుతూ, నా భుజాన్ని వేళ్ళతో మీటి, ఇంట్లోకి వెళ్ళిపోయాడు జీవనమూర్తి.

నేనా ట్రిప్పులో వారం రోజులపాటు వున్నాను బందర్లో. చివరి రోజునగాని తిరిగి జీవనమూర్తిని కలుసుకోవడం పడలేదు.